క్లుప్తంగా

శ్రీకూర్మంలో విశ్రాంత ఉద్యోగుల వార్షికోత్సవం



అప్పారావును సన్మానిస్తున్న దృశ్యం

గార: శ్రీకూర్మంలో విశ్రాంత ఉద్యోగుల వార్షికోత్సవం, పెన్షనర్ల దినోత్సవాన్ని ఆదివారం ఉల్లాసంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శిల్లా సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన పలువురుని ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా సబ్‌ట్రెజరీ అధికారి వై.సూర్యారావు, ఏపీజీవీబీ మేనేజర్ డీవీఎస్ శర్మలు హాజరయ్యారు. విశ్రాంత డైట్ లెక్చరర్ దివిలి అప్పారావును దుశ్శాలువుతో సత్కరించారు. కార్యక్రమంలో కేవీ రమణాచార్యులు, నారాయణమూర్తి, చుక్క రామిరెడ్డి, డి. వెంకట్రావు, ఏవీయల్ నరసింగరావు, కోరాడ మాణిక్యరావు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనం, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆర్కెస్ట్రా అలరించింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు మాట్లాడుతూ పేదలు, సామాన్యులకు న్యాయ సహాయం అందేలా కృషి చేయాలన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

చురుగ్గా రహదారి నిర్మాణం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సచివాలయం కన్వీనర్ శ్రీనివాసనాయుడు

లావేరు: మండలంలోని మురపాకలో గ్రంథాలయం నుంచి అసిరితల్లి అమ్మవారి గుడివరకు సిమెంట్ రోడ్డు పనులను చురుగ్గా చేపడుతున్నారు. హైస్కూల్ విద్యార్థులు క్రీడా స్థలానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉండేది. అలాగే పలు ఆలయాలు, పొలాలకు వెళ్లేందుకు ఎంతో అవసరమైన రహదారిని బాగుచేయడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సహకారంతో గడపగడపకు మనప్రభుత్వం నిధులతో ఇక్కడ 150 మీటర్ల సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాస నాయుడు ఆదివారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తేనెల విద్యాసాగర్, పెయ్యిల లక్ష్మణరావు, అధికారులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న డైరెక్టర్ రఘుకార్తీక్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ కూర్మాన ప్రేమకుమార్ రాసిన 'ప్రొడక్షన్ ప్లానింగ్ అండ్ కంట్రోల్' పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ బెండి రఘుకార్తీక్ ఆదివారం ఆవిష్కరించారు. బోధకులు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేసిన రచనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పుస్తక రచనకోసం చేసిన పరిశోధన, పరిశీలన వల్ల బోధకుల్లో నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామణమూర్తి నాయుడు, డాక్టర్ బాలభాస్కరరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఈ-పంట నమోదు



ఈ-క్రాప్ బుకింగ్ చేస్తున్న ఆర్‌బీకే అసిస్టెంట్ సుగుణాకరరావు

జి.సిగడాం: రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేస్తున్నారు. మండల పరిధిలో 21 రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు నడిమివలస, జి.సిగడాం, ఎస్‌పిఆర్‌పురం గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాలను చేపట్టారు. ప్రత్యేక యాప్‌లో పంటల నమోదు చేసి, రైతు పేరు, సర్వే నంబర్, ఎంత విస్తీర్ణంలో పంటలు వేశారు, ఏయే పంటలు వేశారు వంటి వివరాలను నమోదు చేస్తున్నారు. విపత్తుల సమయంలో పంటలు నష్టపోతే పరిహారం అందేందుకు ఈ- క్రాప్ ఉపకరిస్తుందని అగ్రికల్చర్ అసిసెంట్లు కుమరాపు సుగుణాకరరావు, అలుగోలు లక్ష్మీనారాయణ, అనుష వివరించారు.

ఆలయాలకు మార్గశిర శోభ

● తిరుప్పావై ప్రవచనాలు ప్రారంభం



కోదండరామాలయంలో తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: మార్గశిర మాసం ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు ఆలయాలలో తిరుప్పావై ప్రవచనాలు వైభవంగా జరిగాయి. శ్రీకాకుళం పట్టణం పాలకొండ రోడ్డులోని కోదండరామాలయంలో శ్రీమాన్ ఎంఏవీ శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో మార్గశిర పూజలు జరిగాయి. బంకుపల్లి శేషాచార్యులు అర్చకత్వంలో ఉదయం భక్తులంతా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి విష్ణు సహస్రనామ పారాయణలు చేసి మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వక్త శ్రీనివాసాచార్యులు మార్గశిర వ్రత ప్రాధాన్యాన్ని వివరించారు. భగవంతుని పొందడానికి పుష్పాలతో పూజించడం, నామ సంకీర్తన, ఆత్మ సమర్పణ జరగాలన్నారు.

● స్థానిక నారాయణ తిరుమలలో ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తిరుప్పావై ప్రవచనాలలో మొదటి పాశురమైన 'మార్గళిత్తింగళ్.. మార్గశిర మాసాన్ని వర్ణించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చిన్నబజారులోని దూదివారి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కూడా ఆలయ అర్చకులు రేజేటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గుజరాతీపేట జగన్నాథస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా జగన్నాథ, సుభద్ర, బలభద్రులకు ప్రత్యేక పూజలు జరిగాయి. పెంట వంశీయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

మేలుకొలుపులకు శ్రీకారం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు చోట్ల ధనుర్మాస మేలుకొలుపు వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పాతశ్రీకాకుళంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ భజన మండలి ఆధ్వర్యంలో పురవీధులలో మేలుకొలుపుతో కూడి గీతాలను ఆలపించారు. మేలుకొలుపు ప్రక్రియ భోగి పండుగ వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం తిరుప్పావై ప్రవచనాలలో భాగంగా గోదాదేవి పాశురాలపై ఉపన్యాసం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఎల్.నందికేశ్వరరావు, మల్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

● బలగలోని హరేరామ మందిరం ఆధ్వర్యంలో మేలుకొలుపు భక్త బృందం మొదటి రోజు బొంది లీపురంలోని జగన్నాథస్వామి ఆలయం వద్ద ప్రదర్శన చేసి మందిరం బావాజీ లక్ష్మీధర దాస్ ఆశీస్సులు అందుకున్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: సంక్రాంతి వరకు నిర్వహించే ధనుర్మాస పూజలు ఫరీదుపేట, కొయ్యాం, పూడివలస, కేశవరావుపేట తదితర గ్రామాల్లో ఆదివారం ప్రారంభమయ్యాయి. రోజూ ఉదయాన్నే మేలుకొలుపుతో ఈ ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. భజన బృందాలు ప్రత్యేకంగా మేలుకొలుపు నిర్వహిస్తారు. ధనుర్మాస వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు.



నారాయణ తిరుమలలో తిరుప్పావై పారాయణలు చేస్తున్న అర్చకులు



ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో మేలు కొలుపులో పాల్గొన్న చిన్నారులు, యువకులు



ప్రత్యేక అలంకరణలో గుజరాతీపేట జగన్నాథ స్వామి



గీతాలను ఆలపిస్తున్న భజన బృందం



బలగ హరేరామ మందిరం భక్తబృందం మేలుకొలుపు

ఏపీటీఎఫ్ మండల శాఖ ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

జి.సిగడాం: పాలఖండ్యాం యూపీ పాఠశాలలో ఏపీటీఎఫ్ మండల శాఖ ఎన్నిక ఆదివారం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా శీర రాము, అధ్యక్షుడిగా కాయల రమేష్, ప్రధాన కార్యదర్శిగా కిల్లారి వెంకట రమణ, ఉపాధ్యక్షులుగా చిత్తిరి జగదేష్, త్రిపురాన తవిటియ్య, గేదెల గీత, పిట్టా అప్పారావు, కార్యదర్శులుగా బూరి అచ్చుతరావు, కోనారి నారాయణప్పడు, చిప్పాడ భవాని, బెవర ఉమామహేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్‌గా మొయ్యి జనార్దనరావు, ఎస్‌వీఆర్ మూర్తి, కేవీఆర్‌మూర్తి, 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా మజ్జి మదన్‌మోహన్, ఎం.రమణారావు, విజయకుమార్ వ్యవహరించారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఏపీటీఎఫ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మక్క గంగేశ్వరి, పూర్వ అధ్యక్షుడు పడాల అప్పన్న, పాసపు సత్యారావు, దుంగ వీరయ్య, పప్పల తిరుమలరావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులతో గ్రంథాలయాధికారి



లావేరు: చదవడం మాకిష్టం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో ఆదివారం చదవడం–మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ప్రతీ ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహాభారతం, రామాయణ ఇతిహాసాల్లో ప్రధాన పాత్రలపై విద్యార్థులు మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.

లావేరులో..

లావేరు: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని లావేరు గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. రామాయణం, మహాభారతం గురించి తెలియజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య పాల్గొన్నారు.

లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో పోటీలు

శ్రీకాకుళం కల్చరల్:

నగరంలోని పాతశ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు పద్యపఠన పోటీలు ఆదివారం జరిగాయి. 17 మంది విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. పద్యంతో పాటుగా భావం చెప్పిన రేవంత్‌కు ప్రథమ, పూజ్యశ్రీకి ద్వితీయ, భవిష్యకు తృతీయ, సుధన్వసాయి నాలుగో స్థానంలో నిలిచారు. విజేతలకు సంస్థ వ్యవస్థాపకులు ఎల్.నందికేశ్వరరావు, అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బి.ఎం.ఎస్. పట్నాయక్, నాగకుమార్, రామారావు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి



సాయికుమార్‌ను సన్మానిస్తున్న ఏపీ దళిత మహాసభ సభ్యులు

రణస్థలం: డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలోని బహుజనుల ఆత్మీయ వన భోజన ఆహ్వాన సదస్సుకు హాజరయ్యారు. రాజ్యాధికారం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. అణగారిన వర్గాలతోపాటు బడుగు, బలహీన వర్గాలన్నీ మెరుగైన సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ మాయా జూదం ఆడకురా....ఈ బ్రాందీ మత్తుకు లొంగకురా పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయికుమార్‌ను సన్మానిస్తున్న ఏపీ దళిత మహాసభ సభ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏపీ దళిత మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి దేబారికి రాము, అధ్యక్షుడు కడియారపు కుమారస్వామి, గౌరవ అధ్యక్షుడు గుర్ల సంహాద్రి, కార్యదర్శి సింకసింహాద్రి, ఉపాధ్యక్షుడు కడియారపు రాజయ్య, వైస్ ప్రెసిడెంట్ డి.కుసుమ, నాయకులు ఎస్.ఈశ్వరరావు, కె.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: డిప్లమా విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చిలకపాలెంలోని శ్రీశివానీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు అన్నారు. కాలేజ్‌లో ఆదివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, వినోద కార్యక్రమాలు ఆలరించాయి. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం నైపుణ్యం గల యువత అవసరమన్నారు. పారిశ్రామిక అవసరాలను అనుగుణంగా విద్యాలో రాణించాలన్నారు. సిలబస్‌లో సైతం సాంకేతిక విద్యాశాఖ అనేక మార్పులు చేసిందన్నారు. డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలభైరవునికి రాహుకాల దీపాలు



కాలభైరవునికి రాహుకాల దీపాలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో నిర్వహిస్తున్న కాలభైరవ దీక్షలో భాగంగా ఆదివారం రాహుకాల దీపాలను వెలిగించారు. పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో యంత్ర పూజలు నిర్వహించారు.

● ఫ్లైట్‌డే వేడుకలు



వేడుకల్లో రాజారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టి 120 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి ఫ్లైట్ డే వేడుకలను ఆదివారం లయన్స్ క్లబ్ శ్రీకాకుళం, ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విశాఖపట్నం రాజారెడ్డి, రొటేరియన్ డి.రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో విమాన ప్రయాణం గగనమైన పరిస్థితుల నుంచి.. నేడు సాధారణ ప్రజలు సైతం విమాన ప్రయాణం చేసే పరిస్థితి రావడం సంతోషదాయకమన్నారు. దేశంతోపాటు రాష్ట్రంలోను ఎయిర్ పోర్టులను విస్తరిస్తున్న రాష్ట్రప్రభుత్వ కృషిని కొనియాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురంగి మోహనరావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బాడన దేవభూషణరావు, జిల్లా టూరిజం అధికారి ఎస్.నారాయణరావు, ఎయిర్ ట్రావెలర్ సెక్రెటరీ లయన్ నటుకుల మోహన్, చార్టెడ్ అకౌంటెంట్ బరాటం శ్రీరామ్మూర్తి, వరలక్ష్మి, జామి భీమశంకర్, జాయింట్ సెక్రటరీ అప్పలనాయుడు, ట్రెజరర్ ప్రియా బాలాజీ, మెంబర్స్ గోవిందరావు, కామేష్, మర్చంట్ నేవీ, సొండికుల సంక్షేమ సంఘ కార్యదర్శు షావుకారు నాగేశ్వరరావు, ఆర్.రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రసంగం



రమేష్‌శర్మను సత్కరిస్తున్న సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని ఉపనిషన్మందిరంలో వశిష్ఠ గీతపై బంకుపల్లి రమేష్‌శర్మ ఆదివారం ప్రసంగించారు. వాల్మీక మహర్షి రచించిన ఈ కావ్యంలో వశిష్ఠ మహాముని ద్వారా శ్రీరాముడు బాల్యంలోనే విన్నట్లు తెలిపారు. ఉపషన్మందిరం సభ్యులు రమేష్‌శర్మను సత్కరించారు. కార్యక్రమంలో ఎం.మోహనరావు, పి.శ్రీనివాసరావు, ఎస్.నారాయణమూర్తి, పి.పతంజలిశాస్త్రి, బాపయ్య పంతులు, బాబూరావు, కామేశ్వరరావు, నిష్టల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూవీవీప్రతినిధులు

పలాస: రంగోయి గ్రామంలోని ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24న విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్టు వేదిక ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు నీలావతి యూవీవీ గ్రంథాలయంలో ఆదివారం దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఉద్దానం ప్రాంతంలో ప్రభుత్వం నామినేట్ చేసిన పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ముందస్తు నిర్వహిస్తున్న ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో వ్యక్తిత్వ వికాస నిపుణులు, మేధావులు, ప్రముఖ వైద్యులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో యు.వి.వి. అధ్యక్షుడు జోగారావు, కార్యదర్శి బి.చిన్నారావు, ఎం.కామేష్, కుత్తుం ప్రకాశరావు, టి.వాసు, కుత్తుం వినోద్, సుధాకర్, సీతారామయ్య, పోతనపల్లి గీతమ్మ, లోకేశ్వరరావు, మాధవరావు, కృష్ణారావు, బాలరాజు, టి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా పింఛన్‌దారుల దినోత్సవం



శ్రీకాకుళం కల్చరల్: నకారా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు



శ్రీకాకుళం పాతబస్టాండ్: మాట్లాడుతున్న రజనీకాంతారావు

శ్రీకాకుళం కల్చరల్: జాతీయ పింఛన్‌దారుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెన్షనర్ల పితామహుడు ధరమ్ సింగ్ నకారా పోరాటపటిమతో అప్పటి సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి.చంద్రసూద్ తీర్పుతో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు మంజూరైనట్టు వక్తలు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా వద్దగల శాంతా కల్యాణ్ అనురాగ నిలయంలో పెన్షనర్ల దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జిల్లా, పట్టణ శాఖల ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ట్రెజరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.రవికుమార్, జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.ఆర్.ఎస్.ప్రకాశరావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బి.మల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రెజరర్ డి.డి.రవికుమార్ మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలపై సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షనర్లతో ప్రతి నెల 14వ తేదీ సబ్‌ట్రెజరీ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం 75 ఏళ్లు పైబడిన పదిమంది పెన్షనర్లను సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డి.వి.ఎన్.ఆచారి, జిల్లా కార్యదర్శి నర్సింహమూర్తి, పట్టణ అధ్యక్షులు సోమసుందరరావు, ప్రసాదరావు, బలరామకృష్ణ, గోకరాజు, తులసీరావు పాల్గొన్నారు.

రిటైర్డు రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ ఉద్యోగులకు పింఛను హక్కును తీసుకు వచ్చిన 'నకారా'జయంతి కార్యక్రమాన్ని రిటైర్డు రెవెన్యూ ఉద్యోగులు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం గౌరవ అధ్యక్షుడు పి.రజనీకాంతారావు, అధ్యక్షుడు ఎం.కాశీప్రసాద్, ఎ.వి. సూర్యనారాయణ, పూజారి రాంబాబు, ఇతర కార్యవర్గం సభ్యులు, మాజీ రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘప్రతినిధులు సురేష్, జె.వెంకటరావు, డి.చందు, బాలసుబ్రహ్మణ్యం, మోహన్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు జీవనాధారం పెన్షన్

శ్రీకాకుళం: విశ్రాంత ఉద్యోగులకు జీవనాధారం పెన్షన్ అని.. వారి హక్కుగా భావించి ప్రతి ఉద్యోగికి పెన్షన్ అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని జిల్లా ట్రెజరీశాఖ డిప్యూటీ డైరెక్టర్ సి.రవికుమార్, విశ్రాంత డీఈవో బి.మల్లేశ్వరరావు అన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు శ్రీకాకుళంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న వీరు మాట్లాడారు. ధరమ్ సింగ్ నకారా పోరాటాలను చూసిన అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి.చంద్రచూడ్ ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వాలు పెన్షన్ మంజూరు చేసిందన్నారు. ఆదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, ఎం.ఎస్.ఆర్.ఎస్.ప్రకాశరావు, నర్సింహామూర్తి, సోమసుందరరావు, ప్రసాదరావు, బలరామకృష్ణ పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజుకు కృతజ్ఞతలు



మంత్రి అప్పలరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంతోష్‌కుమార్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ వైఎస్సార్‌సీపీ జిల్లా పబ్లిక్‌వింగ్ కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. దీంతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పదవి రావడానికి కృషి చేసినందుకు మంత్రికి సంతోష్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మందస మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యం, నాయకులు మద్దిల రాజు, యెలకల మోహనరావు, బమ్మిడి బాలకృష్ణ ఉన్నారు.

గోదాదేవి మాలధారణ

వజ్రపుకొత్తూరు రూరల్: రిట్టపాడులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 25 మంది భక్తులు గోదాదేవి మాలధారణ చేశారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. జనవరి 14వ తేదీ వరకు దీక్ష పాటిస్తూ అదే రోజు గోదాదేవి కల్యాణం జరిపిస్తామని భక్తులు చెప్పారు.